తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

బుధవారం 30 జులై 2025 | పేజీలు : 8




Follow :

## రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా

# బిజెపి అడ్డాగా మారనుంది

**○ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర**



**ఖమ్మం,జులై 29 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లాలో బిజెపి మరింత బలోపేతం అవుతుంది అని, కమ్యూనిస్టుల గడ్డగా భావించే ఈ జిల్లా రాబోయే రోజుల్లో బిజెపి అడ్డాగా మారనుంది అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో అయన మాట్లాడుతూ వెస్ట్ బెంగాల్‌లో అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలు తమ పార్టీని వదిలి బిజెపిలో చేరుతున్నారన్నారు. . ఖమ్మం జిల్లాలో కూడా కమ్యూనిస్టు కార్యకర్తలు బిజెపిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. వారిని స్వాగతం పలుకుతున్నామని అన్నారు. ఈ దేశాన్ని, సమాజాన్ని, ప్రజలను కాపాడగల శక్తి ఒక్క భారతీయ జనతా పార్టీదే అని, అందరం కలిసి దేశం కోసం, జాతి కోసం, రైతుల కోసం, ప్రజల కోసం పనిచేయాలి పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు సిద్ధాంతం ఇప్పుడు పూర్తిగా విఫలమైంది అని. ప్రపంచ వ్యాప్తంగా వారు క్షీణించి పోతున్నారు. ఒకటిరెండు చోట్ల మాత్రమే గెలుస్తున్నారు ఎద్దేవా చేసారు. వెస్ట్ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాల్లో కూడా బిజెపి క్రమంగా బలపడుతోంది అని, అక్కడ బిజెపి సీట్లు గణనీయంగా పెరిగాయి అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అందులో ముస్లిం లకు 10 శాతం రిజర్వేషన్లను జోడించే ప్రయత్నం చేస్తోంది అని.దీనిని బిజెపి వ్యతిరేకిస్తోంది అని అన్నారు. మిగతా 2లో



## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన

# రేషన్ కార్డుల పంపిణీ

**లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, జూలై 29 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం సాగుతుందని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 84% మంది సన్న బియ్యంతో లబ్ధి పొందుతున్నారని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వాటిని వెంటనే కలెక్టర్ మంజూరు చేయాలని ఆదేశించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజవర్గంలో 6166 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని, 42 వేల కొత్త సభ్యులను చేర్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ధనిక రాష్ట్రం అంటూ గొప్పలు చెబుతూ పేదలకు అన్యాయం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, డి.ఎస్. చౌహాన్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో 350 మందిపై

# డ్రంకన్ డ్రైవ్ కేసులు

**పట్టుబడ్డ వారిలో 8 మందికి ఒక్కరోజు జైలు.. ఇతరులకు జరిమానా..**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని, ఇతరులను ప్రమాదంలో పడేస్తున్నారని, ప్రమాదాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రతి రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత వారం రోజులుగా 350 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.జరిమానా మార్పు కోసమేనని అన్నారు. ఎవరు కూడా కూడా మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని కోరారు.మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పలుమార్లు పట్టుబడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రోడ్లపై ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలతో ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు.

# బ్లాస్టింగ్ లతో బీటలు పడుతున్న ఇంటి గోడలు

**○నష్టపోయిన గిరిజనులకు నష్టపరిహారం ఇవ్వాలి**

**○సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్**



**టేకులపల్లి, జూలై 29 (జనంసాక్షి):** కోయగూడెం ఓసిలో జరిపే బ్లాస్టింగ్ వల్ల, బొగ్గు డంపింగ్ వల్ల కిష్టారం గ్రామంలో ఆదివాసీ గిరిజనుల ఇండ్లు బీటలు వారి ప్రమాదకరంగా మారుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు కిష్టారం గ్రామంలో సిపిఎం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలు తెలుసుకు న్నారు.అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొగ్గు మసి దుమ్ము తో పంటలు నాశనం అవుతున్నాయని, ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతు న్నారని ఆయన విమర్శించారు. సింగరేణి సంస్థ కోసం,సాగు భూములతో పాటు, ఆదివాసీల ప్రాణాలు కూడా కోల్పోతున్నా న్నారు. సింగరేణి సంస్థ మాత్రం భూసేకరణ సందర్భంగా మాయమాట లతో గిరిజనులను మోసం చేశారని ఆయన విమర్శించారు. కిష్టారం గ్రామంలో ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్ చేశారు. దుమ్ము ధూళి వల్ల వరి పొలాలు,పత్తి, మిర్చి పంటలు మసిబారి పోతు న్నాయని అన్నారు. పంటలు నష్ట పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో చదువుకున్న యువకులకు, భూముల కోల్పో యిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించా లని డిమాండ్ చేశారు.

# రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా బిజెపి అడ్డాగా మారనుంది

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఈ రిజర్వేషన్ల బిల్లుకు బిజెపి భేషరతుగా మద్దతు తెలిపింది అన్నారు. కాంగ్రెస్ తెచ్చిన బిల్లులో న్యాయపరమైన లొసుగులు ఉన్నాయని ప్రజలకు అర్థమైందనే, దానిని షెడ్యూల్ 9లో చేర్చాలని కేంద్రాన్ని నిందిస్తూ తప్పుడు ప్రచారం చేస్తోంది పేరుకొన్నారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఆ హామీల ద్వారా అధికారంలోకి వచ్చిందని గుర్తించుకోవాలి అని. అందుకే ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అందులో ఒక్కశాతం తగ్గినా బిజెపి ఊరుకోదు అన్నారు. రైతుబంధు బంద్ పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతుండటంతో కేవలం రెండు విడతలుగా రూ.6 వేల చొప్పున రైతుభరోసా నిధులను విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎవరు నడుపుతున్నారో అర్థం కాని పరిస్థితి ఉందని, కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పాదయాత్ర చేయలేని స్థితిలో ఉన్నారని, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర చేయాలని నిర్ణయించడమే దీనికి నిదర్శనం యెద్దవా చేసారు. 2024%-%25 రబీ సీజన్లో, తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా మొత్తం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు.

కానీ రైతుల అవసరానికి అనుగుణంగా.. నరేంద్ర మోదీ ప్రభుత్వం, అవసరానికి మించి 12.47 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ను సరఫరా చేసింది అని, అంటే 2.67 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా ఇచ్చింది అని పేర్కొన్నారు. రబీ సీజన్లో డీఏపీ అవసరం 1.50 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, కేంద్రం 1.74 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసింది అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఖరీఫ్ 2025 సీజన్ (ఏప్రిల్ %-% జూలై 22 వరకు) లో తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా మొత్తం 6.14 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, కేంద్రం ఇప్పటికే 6.12 లక్షల మెట్రిక్ టన్నులు పంపించిందిబీఅన్నారు. ఇప్పటి వరకు 4.36 లక్షల మెట్రిక్ టన్నులు అమ్మకాలు జరిగాయి. ఇంకా 1.76 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ రాష్ట్ర గోదాముల్లో ఉంది, అదనంగా 19,600 మెట్రిక్ టన్నులు రవాణాలో ఉన్నాయని, మొత్తం 1.96 లక్షల మెట్రిక్ టన్నులు రైతుల కోసం సిద్ధంగా ఉన్నాయి తెలిపారు. అదే విధముగా ఖరీఫ్లో డీఏపీ అవసరం 2.40 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఇప్పటివరకు అవసరమైన ప్రొ రేటా మొత్తంగా 1.81 లక్షల మెట్రిక్ టన్నులకుగానూ, కేంద్రం 1.85 లక్షల మెట్రిక్ టన్నులు అందించిందని. ఇందులో 1.53 లక్షల మెట్రిక్ టన్నులు అమ్మకాలు కాగా, ఇంకా 32,000 మెట్రిక్ టన్నులు స్టాక్లో ఉన్నాయి అని. 10,804 మెట్రిక్ టన్నులు రవాణాలో ఉన్నం దున, రైతులకు అందే మొత్తం స్టాక్ 43,000 మెట్రిక్ టన్నులుగా ఉంటుంది తెలిపారు. ఖమ్మం చుట్టూ నాలుగు జాతీయ రహదారులు, గ్రీన్ వేలు మంజూరు చేయడం ద్వారా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తుందని, ఖమ్మం నగర అభివృద్ధికి రూ.450 కోట్లు కేటాయించింది తెలిపారు.

# చెరువు శిఖం భూమిపై సాగుకు హక్కు కల్పించాలి

**- దళితుల నిరసనకు పలు రాజకీయ పార్టీలు, దళిత సంఘాల మద్దతు -ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ని సస్పెండ్ చేయాలని డిమాండ్**



**మునగాల, జూలై 29 (జనంసాక్షి):** మండల పరిధిలోని గణపవరం గ్రామంలో చెరువుశిఖం భూమి విషయమై గత సంవత్సర కాలంగా గ్రామానికి చెందిన దళిత కుటుంబాలపై అక్రమంగా కేసులు నమోదు చేస్తూ తమని ఇబ్బందులకు గురిచేస్తున్న మునగాల ఎస్ఐ బి. ప్రవీణ్ కుమార్ పై చట్టరీత్యా తక్షణమే చర్యలు తీసుకొని ఆయనను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు పలువురు గణపవరం గ్రామానికి చెందిన దళితులు ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కు గణపవరం గ్రామంలోని చెరువు భూమిలో భూమి యాజమాన్య హక్కు కల్పించి నిరుపేదలైన దళితులకు సేద్యం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని తహసిల్దార్ రామకృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. తదుపరి స్థానిక అంబేద్కర్ విగ్రహంనందు దళితులపై అక్రమ కేసులు నమోదును నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ యొక్క నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు దళితులు మాట్లాడుతూ, భూమి లేని నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన తాము గణపవరం చెరువు శిఖం భూమిలో ఎన్నో ఏళ్లుగా సేద్యం చేసుకుని బ్రతుకుతుండగా, అదే గ్రామానికి చెందిన గోపిరెడ్డి నాగిరెడ్డి అనే 20 ఎకరాల భూస్వామి తమపై దౌర్జన్యంగా గత సంవత్సర కాలంగా తప్పుడు కేసులు పెడుతూ తమ తాతల తండ్రుల నుండి భూమిని నమ్ముకొని బతుకుతున్న తమను కావాలని పలు రకాలుగా ఇబ్బందులు పెడుతూ డబ్బులు వెదజల్లి అక్రమ కేసులు తమపై బనాయించి స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారని బాధిత దళిత కుటుంబాలకు చెందిన సూరేపల్లి రాములు, సూరేపల్లి గోపి, సూరేపల్లి శ్రీను,సూరేపల్లి రమేష్ తదితరులు ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం, బిఆర్ఎస్ మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ఎల్పి రామయ్య, కాంగ్రెస్ పార్టీ గణపవరం గ్రామ శాఖ అధ్యక్షుడు సూరేపల్లి రమేష్, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, సూరేపల్లి పిచ్చయ్య, సూరేపల్లి కోటయ్య, సూరేపల్లి వెంకన్న, మాతంగి భిక్షం, బచ్చలకూర వెంకటేష్, సూరేపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

# బ్లాస్టింగ్ లతో బీటలు పడుతున్న ఇంటి గోడలు

సాగు భూములు కోల్పోయిన వారికి కొందరికి ఇంకా నష్ట పరిహారం, పునరావాసం అందలేదని, వారికి వేంటనే నష్టపరిహారం, పునరావాసం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న,జోగ దశరథ్,చింత రమేష్ బాబు,జబ్బ రామకృష్ణ, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యబాల స్కూల్లో ఎన్నికలు

## స్కూల్ ఫౌండర్ ఛైర్మన్ ఫాదర్ కాటరాజు



**భువనగిరి రూరల్ జులై 29(జనంసాక్షి)**

మండలంలోని అనాజీపురం గ్రామం లో దివ్య బాల స్కూల్ లో ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిగా స్కూల్ ఫౌండర్ ఛైర్మన్ Rev ఫాదర్ కటా రాజులు పాల్గున్నారు. ఈ సందర్బంగా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి అని తెలిపారు మరియు స్కూల్ కరస్పాండెంట్ చిన్నప్ప మాట్లాడుతు ప్రజా స్వామ్యం లో ఓటు చాల విలేవైనది అని తెలిపారు.విద్యార్థులు రాజకీయంగా ఎడగలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సౌజన్య మట్లాడుతు ఎన్నికలు గెల్పుందిన విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కి కృషి చెయ్యాలి అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గున్నారు.

# మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్లు



**గుర్రంపోడు, జులై 29: (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 8వ తరగతి నుండి 9వ తరగతి వరకు,ఇంటర్మీడియేట్లో మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.రాగిణి తెలిపారు. జులై 30 నుండి ఆగష్టు 3 వరకు టీసీ,స్టడీ సర్టిఫికెట్లతో విద్యార్థులు హాజరు కావాలని అన్నారు. మరిన్ని వివరాలకు 93973 20844 నెంబర్ సంప్రదించగలరు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరిక పూర్తిగా అవాస్తవం

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి



**కొండమల్లేపల్లి, జులై 29 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతచెట్టు తండా, వద్య తండా, జేత్య తండా, ఫుల్ సింగ్ తండాలకు చెందిన 200 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారని కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాల్లో వాస్తవం లేదని దిక్కు లేకుండా బిఆర్ఎస్ మాజీ పాత నాయకులే మళ్లీ కొత్తగా బిఆర్ఎస్ లో చేరారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం ఆయన మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసిలు నేనావత్ లక్కీ దాస్ నాయక్, రాణి రాజు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్ లతో కలిసి మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో బిఆర్ఎస్ పార్టీలో అభ్యర్థులు కరువయ్యారని, పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసి ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. ఎమ్మెల్యే బాలు నాయక ఆధ్వర్యంలో 18 నెలల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు ఆత్మీయ భరోసా, ఉచిత విద్యుత్, ఉచిత సన్న బియ్యం, ఆరోగ్యశ్రీలో ఐదు లక్షల నుండి 10 లక్షలు వరకు భీమా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత రుణాలు, గ్యాస్ సబ్సిడీ, మంజూరు చేశామన్నారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని గ్రామాలలో 14058 మంది రైతులకు అక్షరాలా 15 కోట్ల 60 లక్షల, 76,546 రూపాయలు రుణమాఫీ చేశామని,1395 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, 350 మందికి మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని మిగతా వారికి రెండవ దశలో పూర్తి చేస్తామన్నారు. కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పెండ్లిపాకల రిజర్వాయర్ పనుల పాత టెండర్ రద్దు చేసి కొత్త టెండర్లను త్వరలో ప్రారంభిస్తామన్నారు. త్వరలో మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల రాబోతుందన్నారు. యువతకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలం అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు పని గట్టుకొని కాంగ్రెస్ పార్టీని విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదా నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంగ్యా నాయక్, మంజుల రవి, యేకుల సురేష్, రాంబాబు యాదవ్, ఇస్లావత్ సురేష్, కిషన్, విఠల్, నాగేష్, చందర్, సైదులు, శ్రీధర్, కిషన్, రాం బాబు,అంజయ్య,సర్దార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# పట్టణ పరిశుభ్రతే లక్ష్యం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రతి పౌరుడు తన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ముందుండా లని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం 1వ వార్డులో 100 రోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం పట్టణాలను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు ముందుకొస్తే, ప్రజలు కూడా సమానంగా స్పందించి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కాలనీల్లో తడి,పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు.మురుగు కాలువల నిర్వహణ, దోమల నివారణ చర్యలపై వివరించారు.ప్రజలతో మున్సిపల్ సిబ్బంది నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని స్పందించారు.పట్టణ శుభ్రత సామూహిక బాధ్యత అన్నారు.ప్రజలు తమకు తోడుగా ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ , మున్సిపల్ అధికారులు డిఈ సత్యారావు ,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ , ఏఈ తిరుమలయ్య , ఆర్‌ఐలు గౌసుద్దీన్,అజీముద్దీన్, వార్డు అధికారి నరేష్ ,టీఎంసీ శ్వేత,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ సిబ్బంది, హెల్త్ వర్కర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఆటో వాలా ఆనంద హేళ

## ఆటోవాలాలకు ఆర్థిక బాసటగా జాలే బ్రదర్స్ నరసింహా రెడ్డి, తిలక్ రెడ్డి ఆర్థిక సాయంతో ఊరట..

**చందంపేట జనంసాక్షి జూలై 29**
చందంపేట మండలంలోని ఉస్మాన్ కుంట యాపలపాయతండ రేకులగడ్డ మరియు వివిధ గ్రామాలకు చెందిన 8 మంది యువకులకు హైదరాబాద్ లో జీవన ఉపాధి కోసం వెళ్లిన వారికి ఆటో కొనుకునేందుకు ఆర్థిక సహకారం అందించారు.జాలే నరసింహ రెడ్డి , తిలక్ రెడ్డి ఆటోలను ట్రయల్ కొట్టి ఆటో తీసుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా. నరసింహారెడ్డి మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలన్నారు .కష్టపడి జీవితంలో ఎన్నో శిఖరాలకు అవరోధించాలని వారికి సూచించారు. అనంతరం సాయం పొందిన యువత మాట్లాడుతూ.. అడగగానే మంచి మనసుతో స్పందించి మాకు సహాయ సహకారాలు అందించిన జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.



# కొండమల్లేపల్లిలో త్వరలో ప్రభుత్వ నూతన కార్యాలయాల ఏర్పాటు

## నేనావత్ లక్కిదాస్ నాయక్



**కొండమల్లేపల్లి, జులై 29 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాల అమలు తోపాటు గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గాజీ నగర్ మాజీ ఎంపిటిసి నేనావత్ లక్కీదాస్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలు, పంచాయితీలు ఎంతో అభివృద్ధి చెందుతున్నా యన్నారు. ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ముందుకెళ్తున్నారని ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధిలో ఎక్కడా రాజీ లేకుండా పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తామన్నారు. మండల ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, ప్రభుత్వ సేవలు అందించడానికి ముఖ్యమైన కార్యాలయాలు ఏర్పాటుకు అతి త్వరలో మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ భవనం, పోలీస్ క్వార్టర్స్, తాహసిల్దార్ కార్యాలయం, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు కల్పించి గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాలు త్వరలో ప్రారంభిస్తామన్నారు. మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు తొందరగా పూర్తిచేసి ప్రజలకు సాగు తాగునీరు అందిస్తామన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సిసి రోడ్లు, నూతన విద్యుత్ స్తంభాలు, ప్రతి గ్రామంలో మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, ఉచిత సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిర మహిళా శక్తి పథకంలో మహిళలకు ఉచిత రుణాలు, ధరణిలో లోపాలు సవరించి భూభారతి ప్రవేశపెట్టి భూముల సమస్యలను పరిష్కరించామన్నారు. మండలంలో బిఆర్ఎస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.



# భీమాతో పాలసీదారు కుటుంబానికి ఆర్థిక ధీమా

## ఎస్ బి ఐ ఆర్ఎం శివకృష్ణబాబు

**మాడ్గులపల్లి, 29 జూలై ( జనంసాక్షి):**
భీమాతోపాలసీదారుకుటుంబా నికి ఆర్థిక ధీమాలభిస్తుందని ఎస్ బిఐ ఆర్ఎం శివకృష్ణ బాబు అన్నారు.మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన బొంగరాల సతీష్ ఇటీవల ప్రమాదవశత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెంద డం జరిగింది.మృతుడు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన జీవిత భీమా పాలసీ తీసుకోవడంతో రూ.రెండు లక్షల ప్రమాద బీమా మంజూరు కావడం జరిగింది. భీమా సొమ్మును మంగళవారం నామిని అయిన మృతుని భార్య బొంగరాల నాగమణి కి 2 లక్షల రూపాయలు చెక్కును ఆర్ఎం శివకృష్ణబాబు, ఎల్ డిఎం ప్రమిక్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేములపల్లి బ్రాంచ్ మేనేజర్ కె. రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ జి వెంకటేష్,ఏపీఎం భాషపాక చంద్రశేఖర్, సీసీ లు సైదులు, పుట్టల నాగయ్య,విఓఎ లతో పాటు సిఏఫ్ఎల్ కౌన్సిలర్లు ఎం అనిల్ కుమార్, పి సైదులు, ఆర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక విధానంతో ఉద్యాన పంటలను సాగు చేయాలి

## జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకొని రైతులు నూతన సాంకేతిక విధానంతో ఉద్యాన పంటను సాగు చేయాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు.మంగళవారం సూర్యాపేట మండల పరిధిలోని పిల్లలమర్రి, బాలెంల, ఎర్కారం గ్రామంలో సాగు చేస్తున్న ఉద్యాన పంటల సాగును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పంటలను పండించాలన్నారు.ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటలకు కూరగాయ తోటల పెంపకానికి, ఆయిల్ ఫామ్ తోట సాగుకు చేయూత అందిస్తున్నామన్నారు.తుంపర బిందు సేద్యం పరికరాలకు ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా, బీసీ రైతులకు 90 శాతం రాయితీ, జనరల్ రైతులకు 5 ఎకరాల వరకు 90రాయితీ , ఐదు ఎకరాలు పైబడిన రైతులకు 80శాతం రాయితీతో డ్రిప్ అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, యనాల సుధాకర్ రెడ్డి,సురేష్, రైతులు పాల్గొన్నారు.

# బానిస బతుకు నుంచి 29 మంది కార్మికులకు స్వగ్రామాలకు తరలింపు

**దేవరకొండ, జులై 29 (జనంసాక్షి)**
కృష్ణా పరివాహక ప్రాంతాలైన నేరేడు గుమ్ము మండలం లోని వైజాగ్ కాలనీ పీపీ పల్లి మండలంలోని పెద్ద గుమ్మడం గ్రామాలలో ఉన్న 29 బానిస కార్మికులను స్థానిక ఆర్డీఓ ఎస్ రమణారెడ్డి మంగళవారం వారి స్వగ్రామాలకు సురక్షితంగా తిరిగి పంపారు. బానిసకార్మికుల చట్టం 1976 ప్రకారం బానిసలుగా ఉన్న వ్యక్తులను వారి యజమానుల నుండి విడిపించి, స్వేచ్ఛగా జీవించే అవకాశం కల్పించి,వారిని సురక్షితంగా స్వగ్రామాలకు పంపుతున్నట్లు తెలిపారు. కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ ఈ కార్మికుల రక్షణలో భాగంగా రెవెన్యూ, పోలీసు సిబ్బందితో ఎస్కార్డుగా నియమించి వారి స్వగ్రామానికి పంపినట్లు తెలిపారు. బానిస శ్రమ వ్యవస్థను పూర్తిగా



నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలని పిలుపునిచ్చారు.

# గుండాల మండలంలో నానో యూరియాపై అవగాహన సదస్సు



**గుండాల, జూలై 29 (జనంసాక్షి)**
పంట మార్పిడి లేకుండా ప్రతీ ఏటా ఒకే రకమైన పంట పండిస్తూ అధికంగా యూరియా చల్లితే భూసారం దెబ్బతింటుందని, అధిక దిగుబడి పొందాలంటే సహజ ఎరువులతో పాటు, నానో యూరియాను వేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, ఆత్మ డీపీడీ సరిత అన్నారు.మండలంలోని ముత్తాపురం గ్రామంలో మంగళవారం నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించారు. యూరియా వాడకంతో నీరు, గాలీ గాలుష్యం ఏర్పడుతుందని, వ్యాధులు సంక్రమిస్తాయని, దిగుబడి తగ్గుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో అవగాహన లేక ఎకరానికి ఎక్కువ మోతాదులో యూరియాను చల్లుతున్నారన్నారు. ప్రస్తుతం అన్ని చోట్ల నానో యూరియా అందుబాటులో ఉందని, ఒక బస్తా యూరియాతో పాటు. ఎకరానికి 500 మి.లీలు పిచికారి చేస్తే సరిపోతుందన్నారు. ఇప్పటికే మట్టి పరీక్షలు చేయడం జరిగిందని, పంట మార్పిడి లేకుండా సాగు చేయడం, అధిక మోతాదులో రసాయనిక ఎరువులు చల్లడంతో భూసారం దెబ్బతిన్నదని, రానున్న కాలంలో భూమిలో పోషకాలు లేకుండా పోతాయని తెలిపారు. నేలను కాపాడుకుంటేనే అన్నిరకాల పంటలు సాగు చేసుకోవచ్చునని అన్నారు. అనంతరం డ్రోన్తో నానో యూరియా పిచికారి చేయడంపై రైతులకు అవగాహన కల్పించారు. కలుపు మందుతో ఎట్టి పరిస్థితిలో నానో యూరియా పిచికారి చేయవద్దని సూచించారు. అనంతరం పీఏసీఎస్ను సందర్శించి యూరియా ఎంత ఉందని తెలుసుకున్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని, కొరత లేదని, రైతులు ఒకే సారి కాకుండా విడుతల వారిగా తీసుకోవాలన్నారు. తంబ్ మిషన్ మరొకటి తెచ్చుకుని మరో గోదామును అద్దెకు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మండలంలో రైతులు ఎక్కువ ఉన్నందున ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ గొగ్గెల రామయ్య, ఏఓ వెంకట రమణ, ఏఈఓలు లెనిన్, బాల రాజు, వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు, మానాల ప్రభాకర్, తిరుక్కొవళ్లూరి వెంకటేశ్వర్లు, ప్రణీత్, రైతులు పాల్గొన్నారు.

# ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఇంటింటా ఫ్రైడే డ్రై డే ద్వారా లార్వాలను చంపేయాలి**

**జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్ వెల్లడి**



**చింతకాని జులై 29(జనం సాక్షి)**
ప్రజల సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ కళావతి భాయ్ తెలిపారు మంగళవారం మండల ప్రజలు ప్రభుత్వాసుపత్రి చేసి రికార్డుల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులకు స్పెషలాఫీసర్ గా నియమించా మన్నారు.నాగులంచ గ్రామంలో పర్యటించి సీజనల్ వ్యాధులపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా గ్రామంలో జ్వర పీడితులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు.. అదేవిధంగా ఇప్పటినుంచి ఆశాలు సిబ్బంది ప్రతిరోజూ ఫ్రైడే డ్రై డే నిర్వహించి లార్వాలు ఇండ్లలో లేకుండా చూసుకోనవలెనని ఆరోగ్య విద్య ప్రజలకు తెలియజేయవల్లని సూచించారు. అదేవిధంగా వర్షాలు అధికంగా ఉన్న సందర్భంలో లార్వాణి వెంటనే తొలగించి దోమల బాధ నుండి అరికట్టుకోవాలని, దోమతెరలు వాడవలనని మరియు యాంటీ లార్వా మెథడ్స్ ను తీమ పాస్ లాంటివి మొదలైనవి పిచికారి చేపించవలెనని చెప్పి నారు.. మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సందర్శించినారు... గ్రామంలోని ప్రజలకు తగు సూచనలు ఈ కాలంలో కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగవలెనని సూచించారు. మాత్రం కూడా ఆరోగ్యం మీద అశ్రద్ధ చేయకుండా వెంటనే ఆరోగ్య కార్యకర్త వద్దకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకొని తగ్గని పక్షంలో వెంటనే చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వెళ్లి వైద్యాధికారి ఆధ్వర్యంలో చికిత్స చేయించుకోగలరని సూచించినారు. కార్యక్రమం లో మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్, డాక్టర్ వేణు మాధవ్.సిహెచ్ఓ వీరేందర్ సూపర్వైజర్ కృష్ణారావు సిస్టర్ లక్ష్మి ఆశాలు దైవమా సుజాత పద్మ అదేవిధంగా గ్రామ సెక్రెటరీ రామారావు పంచాయతీ సిబ్బంది నాగేశ్వరావు పాల్గొన్నారు.

# తెలంగాణ జడ్జిల కార్యవర్గ సభ్యుని గా తుంగతుర్తి జడ్జి ఎంపిక పట్ల హర్షం

**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జికి ఘనంగా సన్మానం**



**తుంగతుర్తి జులై 29 (జనం సాక్షి)**
తెలంగాణ జడ్జి ల అసోసియేషన్ ఎన్నికల్లో తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహమ్మద్ గౌస్ పాషా కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక పట్ల మంగళవారం తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హర్షం ప్రకటిస్తూ ఘనంగా సన్మానించారు . ఈ మేరకు తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ తుంగతుర్తికి జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా వచ్చిన తర్వాత నే కేసుల పరిస్కారం త్వరితగతిగా జరుగుతుందన్నారు దీనివల్ల ఇటు కక్షిదారులకు అటు, న్యాయ వాదులకు సంతోషం కలుగుతుందన్నారు. తుంగతుర్తి లో నూతన కోర్టు భవన నిర్మాణం కోసం 29 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని అందుకు జీవో కూడా విడుదల అయిందని అన్నారు త్వరలో ఉన్నతాధికారులతో చర్చించి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిల్డింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు బిల్డింగ్ పనులను కూడా త్వరిత గతిన పూర్తి చేసి నూతన భవనం అందుబాటులోకి వచ్చేందుకు బార్ అసోసియేషన్ తీవ్రమైన కృషి చేయనున్నట్లు తెలిపారు ఇప్పటికే కోర్టులో ఖాళీగా ఉన్న సిబ్బందిని నియమించాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోబార్ అసోసియేషన్. వైస్ ప్రసిడెంట్ కారింగుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ పర్వీన్ వజీర్,. జాయింట్ సెక్రటరీ రవికుమార్ సీనియర్ న్యాయవాదు టి. సత్యనాయణ, కుమారస్వామి స్వామి, జిలకర చంద్రమౌళి బి.రాజరామ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




# గొల్లపల్లిలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే టీం సందర్శన

**టేకులపల్లి, జులై 29(జనంసాక్షి):**
స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే లో భాగంగా మంగళవారం గొల్లపల్లి గ్రామం లోని ఆరోగ్యపకేంద్రాన్ని స్టేట్ సర్వే టీం సభ్యులు సందర్శించారు.ఈ సంద ర్భంగా ఆరోగ్య ఉప కేంద్రం చుట్టూ పరిశుభ్రత, పచ్చదనం, మెడికల్ వ్యర్థాలను పద్ధతిగా క్రిమిరహితం చేస్తున్నారా లేదా అనే విషయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో గృహాలను అంగన్వాడి సెంటర్ ను ప్రభుత్వ పాఠశాలను పంచాయతీ ఆఫీసును సందర్శించి మరుగుదొడ్ల వినియోగం ఇంకుడు గుంతలు తడి చెత్త పొడి చెత్త పద్ధతిగా వేరు చేయు విధానం తదితర అంశాలను పరిశీలించి ప్రజలకు అధికారులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రత్యేక అధికారి రవిచంద్ర, ఎంపీడీవో మల్లీశ్వరి,ఏపీఓ గణేష్ గాంధీ, కార్యదర్శులు చిట్టెమ్మ, శ్వేత,పవిత్ర లతోపాటు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హారిక, వైద్య సిబ్బంది కమల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందంతో విద్యార్థులకు అవగాహన సదస్సు

**పాల్గొన్న తహసిల్దార్, ఎంపీడీవో..**



**బూర్గంపహాడ్ జూలై 29 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఎన్డిఆర్ఎఫ్ బృందం అధ్యక్షతన కళాశాల, పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గోదావరి వరదల పట్ల మనల్ని మనం కాపాడుకోవడం, అదేవిధంగా సందర్భం బట్టి మరొకరిని కూడా కాపాడడం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుకోకుండ పడిపోయిన వ్యక్తికి సిపిఆర్ చేసి బ్రతికించే విధానం, అగ్ని ప్రమాదం, గ్యాస్ లీక్ తదితర అగ్ని ప్రమాదాల నుంచి మనల్ని మనం కాపాడుకోవడం పై అవగాహన కల్పించారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం వారి అనుభవాలను పలు ప్రదర్శనల రూపంలో విద్యార్థులకు చూపారు. దేశంలో జరిగిన ప్రమాదాల పై విద్యార్థులకు వివరించి, పలు ప్రధాన అంశాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ అధికారులు వారి సిబ్బందితో పాటు బూర్గంపహాడ్ తహసిల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ జమలారెడ్డి, ఎస్ఐ మేడ ప్రసాద్, ఎంఈఓ ఎదుసింహరాజు, ప్రిన్సిపాల్ చిన్నా, స్థానిక ఈఓ ప్రభాకర్, ఆర్డఈబ్ల్యూఎస్ ఏ ఈ ఈ సాయి కిరణ్, ఎన్ఎస్ఎస్ పి ఓ జి, శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు నరసింహారావు, వీర్రాజు తో పాటు కళాశాల, పాఠశాల అధ్యాపక బృందం, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



**చింతపల్లి, జులై 29 (జనం సాక్షి)**
ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు... చింతపల్లి మండలం సాయి రెడ్డి గూడెం గ్రామ శివారులో ఎస్సై తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆ సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని విచారించగా వాటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు గాని పర్మిషన్ గాని లేదు అని చెప్పారు, రెండు ట్రాక్టర్లు పట్టుబడి చేసి డ్రైవర్లుపై ఓనర్లపై మీద కేసు నమోదు చేసినట్లు తెలిపారు..



## చదువుతోనే ఉన్నత స్థితికి చేరుకోవచ్చు

**చంద్రుగొండ, జూలై 29 (జనంసాక్షి):**
అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన గ్రంథాలయాన్ని జాతీయ నయీ తాలిం సమితి జాతీయ అధ్యక్షురాలు పి ఉషారాణి ప్రారంభించారు. ప్రవాస భారతీయ వాసవీ సంఘం నిర్వా సహకారంతో జీఎమ్ ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ద్వారా ముప్పై ఏడువేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయల విలువైన పుస్తకాలను విద్యార్థుల వినియోగానికి అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ పుస్తకానికి ప్రత్యామ్నాయం లేదని, చదువే మన శక్తి అని పేర్కొన్నారు.సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని, పుస్తకాలను ఆసక్తితో చదివే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. మండల విద్యాధికారి యు ఆనందకుమార్ మాట్లాడుతూ చినిగిన చొక్కా తొడుక్కో, కానీ మంచి పుస్తకం కొనుక్కో అనే మహాత్మాగాంధీ మాటలను గుర్తు చేశారు. ఉపాధ్యాయుడు శంకర్ మహదేవన్ మాట్లాడుతూ ఒక్క మంచి పుస్తకం లక్షల మంది మస్తిష్కాలను ప్రభావితం చేయగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, ఎర్రగుంట పాఠశాల ఉపాధ్యాయులు శాంతకుమారి, రాజ్యలక్ష్మి, పద్మ సుశీల, మోతీలాల్, జయరాం, మీరా హుస్సేన్, శ్రీనివాసరావు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సిఆర్పీలు శిరీష, నాగమణి, సిసిఓ రమణ తదితరులు పాల్గొన్నారు.

## మంచి వ్యాపార సముదాయాలు ఏర్పడడం నాకు చాలా సంతోషం

**రాధిక టెక్స్ షోరూమ్' ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్..**

**బూర్గంపహాడ్ జూలై 29 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ప్రధాన కూడలిలో 'రాధిక టెక్స్' బట్టల' షోరూంను సారసాక మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ ప్రారంభించినారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతగా సారపాక గ్రామ స్థాయిని దాటి పట్టణ తరహారలో మంచి మంచి వ్యాపార సముదాయాలు ఏర్పడడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. రెండవ బ్రాంచ్ ని విస్తరించి సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారికి అందుబాటు ధరలలో వస్త్రాలను ఉంచడం అభినందించ తగ్గ విషయమని అన్నారు. రాబోయే రోజుల్లో సారపాక గ్రామ ప్రజలకు తగ్గట్టుగా అన్ని రకాల వనరులు ఇక్కడ ఏర్పాటు అవ్వాలని కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం వెంకటరమణ, రాధికతో పాటు గ్రామపెద్దలు గాడె శ్రీనివాసరెడ్డి, ప్రగతి బుక్ స్టాల్ రెడ్డి, గాడె రామిరెడ్డి, కొనుగోలుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొనుగోలు ప్రారంభించారు.

## ఆగస్టు 3న సూర్యాపేటలో జిల్లాస్థాయి యోగాసన సెలక్షన్స్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
వచ్చే నెల 7, 8వ తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి యోగాసన పోటీలలో జిల్లా తరపున పాల్గొనేందుకు ఆగస్టు 3న జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు జిల్లాస్థాయి యోగాసన సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తీకుల్ల సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు వందనపు శ్రీదేవి జనరల్ సెక్రెటరీ గూడూరు నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడునట్లు తెలిపారు.సబ్ జూనియర్ విభాగంలో 10 నుండి 14 సంవత్సరాలు, జూనియర్ విభాగంలో 14 నుండి 18 సంవత్సరాలు, సీనియర్ విభాగంలో 18 నుంచి 20 సంవత్సరాలు, సీనియర్ విభాగంలో ఏ సెక్షన్ లో 28 నుంచి 35 సంవత్సరాలు, సీనియర్ విభాగం బి సెక్షన్ లో 35 నుండి 45 సంవత్సరాలు, సీనియర్ విభాగం సి సెక్షన్ లో 45 నుండి 55 సంవత్సరాల యోగ సాధకులు పాల్గొనవచ్చునని తెలిపారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్స్ 9849844365, 9490137179 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## భూ నిర్వాసితులకు వెంటనే ఉపాధి కల్పించాలి

○ నెల రోజులుగా పని లేని భూ నిర్వాసితులు
○ సివిక్ మెయింటెనెన్స్ టెండర్ ను వెంటనే పిలవాలి






**టేకులపల్లి, జూలై 29 (జనంసాక్షి):**
కె ఓ సి లోని సివిక్ మెయింటెనెన్స్ టెండర్ జూన్ 1న అయిపోయిందని, సింగరేణి అధికారుల జాప్యంతో భూనిర్వాసితులైన కార్మికులకు ఉపాధి లేకుండ పోయిందని వెంటనే భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని మంగళవారం కెఓసి మేనేజర్ కు వినతి పత్రం యూనియన్ నాయకులు అందజేశారు.కెఓసి ఐ ఎన్ టియు సి, పిట్ సెక్రెటరీ బాలాజీ షేక్, యాకూబ్ షావలి రాష్ట్ర అధ్యక్షులు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) మేనేజర్ కు వివరిస్తూ కాంట్రాక్టు కార్మికుల ఎడల అధికారులు నిర్లక్ష్యం వీడనాడాలని వెంటనే కార్మికులకు పాత టెండర్ మ్యాన్ పవర్ తగ్గించకుండా పిలవాలని వారు మేనేజర్కు విజ్ఞప్తి చేశారు.మేనేజర్ మాట్లాడుతూ డీజీఎం సివిల్ రవికుమార్ తో మాట్లాడానని టెండర్ వచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కార్మికులతో యాకుబ్ షావలి మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి టెండర్ సాధించుకునే విధంగా పోరాడాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామ్ కుమార్, వెంకటేష్, అవినాష్, వెంకట నర్సు, మంగ్యా, జి బాలు, గణేష్, శివ, సాయికుమార్, నరేష్, చొప్పరి శీను, చిన్న, శీను పాల్గొన్నారు.

## పంట కాలువ బాగు చేయండి

**అధికారుల నిర్లక్ష్యంపై**
**రైతు సంఘం ఆగ్రహం**



**చంద్రుగొండ, జూలై 29 (జనంసాక్షి):**
సీతాయిగూడెం వెంగళరావు ప్రాజెక్ట్ పంట కాలువను వెంటనే బాగు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. మంగళవారం ఆయన దామచర్ల గ్రామ శివారులో ఉన్న వెంగళరావు ప్రాజెక్ట్ కాలువను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పంటకాలువ తెగిపోయినా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. అధికారులు అలసత్వంతో వ్యవహరిస్తే, ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. పంటలు పండే సమయంలో కాలువ తెగిపోవడంతో తగిన నీరు అందక పంటలు ఎండిపోతున్నాయన్నారు.రైతులు తమ ఖర్చులతోనే కాలువ మరమ్మత్తులు చేసుకుంటుంటే, అధికారులు ఎక్కడ నిద్రపోతున్నారని నిలదీశారు. ఈ జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇలాంటి విషయాలను ఎందుకు సమీక్షించడంలేదని ప్రశ్నించారు.అధికారుల నిర్లక్ష్యం వల్లే పంటలు వేసిన రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో రైతులతో కలిసి ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దిని వేణు, రాజా వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం గూడెంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 సర్వే

**ప్రతి ఇంటిపై స్వచ్ఛత సమాచార సేకరణ**



**చంద్రుగొండ, జూలై 29 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండలంలోని గుర్రం గూడెం గ్రామపంచాయతీలో మంగళవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 సర్వే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సర్వే బృందం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి మరుగుదొడ్ల వినియోగం, ఇంకుడు గుంతల స్థితి, కిచెన్ గార్డెన్ల నిర్వహణ తదితర అంశాలపై 16 ప్రశ్నల ఆధారంగా వివరాలు సేకరించింది.సర్వే బృంద సభ్యులు జయంత్ ఇంటి సభ్యులతో మాట్లాడి ఎ ప్రతిరోజూ తడి, పొడి చెత్త వేరు చేస్తారా? గ్రామపంచాయతీ ట్రాక్టర్ తరచూ వస్తుందా? మరుగుదొడ్లు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా? ఎవరైనా బహిరంగ మలవిసర్జన చేస్తున్నారా? చేతుల పరిశుభ్రత గురించి అవగాహన ఉందా? వంటి అంశాలపై సమాచారం సేకరించారు. అంతేకాకుండా, గ్రామంలోని స్కూల్, అంగన్వాడీ కేంద్రం, పంచాయతీ కార్యాలయం, గుడి వంటి స్థలాలలో మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయా? వినియోగంలో ఉన్నాయా? చెత్త వేరు చేస్తున్నారా? ఇంకా గుంతల ఉపయోగం ఉందా? వంటి అంశాలపై అక్కడి సిబ్బందిని ప్రశ్నించి సమాధానాలను నమోదు చేశారు. గ్రామంలోని పరిశుభ్రత స్థితి, నీటి నిల్వల పరిస్థితిపై గ్రామమంతా తిరిగి పరిశీలించి సర్వే యాప్లో నివేదికను అప్లోడ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వచ్ఛ భారత్ డిస్టిక్ కోఆర్డినేటర్ ఎం. రేవతి, ఎంపీడీవో బయ్యారపు అశోక్ , ఎంపీఓ ఖాన్, గ్రామపంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, స్కూల్ టీచర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఈనెల 31న గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్స్

**కల్లూరు జూలై 29 (జనంసాక్షి)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల కల్లూరు నందు ఈనెల 31వ తేదీన ఇంటర్మీడియట్ లో ఎం ఇ సి, సీఇ సి,గ్రూపులలో మిగిలిన సీట్ల భర్తీ కొరకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ పి. కనకదుర్గ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్స్ కోసం విద్యార్థులు 2025 సంవత్సరం నందు పదవ తరగతి మొదటి సారి పాస్ అయిన వారు. 10వ తరగతి మార్కులు మేము, ఆద య దృవీకరణ పత్రం , కుల ధ్రువీ కరణ పత్రం, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, తదితర ధూపత్రాలతో ఉదయం తొమ్మిది గంటలకు కళాశాలలో హాజరుకావాలని కోరారు. దరఖాస్తులు సమర్పణ: 9 గంటల నుండి 1:00 వరకు కౌన్సిలింగ్ 2:00 నుండి ప్రారంభమవుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు ఈ అవకాశాన్ని విద్యార్థు లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




**కనగల్లు మండల ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కే రాజీవ్ రెడ్డిని ధర్మ సమాజ పార్టీ నాయకులు మంగళవారం ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద్ మహారాజ్, డి.ఎస్.పి మండల అధ్యక్షులు పుల్లెంల పరమేష్ మహారాజ్, ప్రవీణ్ మహారాజ్, బుర్రి రవి మహారాజ్, బాలరాజు మహారాజ్, నవీన్ మహారాజ్ తదితరులు ఉన్నారు.** **కనగల్ జనంసాక్షి**

## ఈనెల 31న గురుకులంలో తక్షణ ప్రవేశాలు

**కే సంధ్యా రాణి... ప్రిన్సిపాల్**

**తుంగతుర్తి, జులై 29,(జనం సాక్షి):**
తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల/పాఠశాల లో ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ లో తక్షణ ప్రవేశాలు (స్పాట్ కౌన్సిలింగ్) చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ సంధ్యారాణి మంగళవారం ఓ ప్రకటన తెలిపారు. ఖాళీగా ఉన్న సిఇసి,హెచ్ఇసి గ్రూపుల్లో ఎంపికైన వారికి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు. విద్యార్థిని మార్చి 2025 పదవ తరగతి తెలుగు లేదా ఇంగ్లీష్ మాధ్యమంలో ఉత్తీర్ణురాలై ఉండాలి అని తెలిపారు. ఈనెల 31న ఉదయం 9 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అసలు ధ్రువీకరణ (కుల, ఆదాయ, జనన ధ్రువీకరణ, ఒరిజినల్ టి సి, బోనో ఫైడ్ ఆధార్ కార్డు ,) పత్రాలు , మూడు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, మూడు చెట్ల జిరాక్స్ లతో హాజరుకావాలని తెలిపారు అదే రోజు సాయంత్రం అర్హుల జాబితా ప్రదర్శిస్తామని వివరించారు.

# యూరియా కోసం సొసైటీ కార్యాలయాల ఎదుట బారులు తీరిన రైతన్నలు

**కల్లూరు జూలై 29 (జనంసాక్షి)**
ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయ సీజన్ పంటల సాగుకు సంబంధించి రైతులు రసాయనిక ఎరువులు వాడకంలో భాగంగా యూరియా కోసం మండలంలోని కల్లూరు, చెన్నూరు సొసైటీ కార్యాలయాల ముందు మంగళవారం ఉదయం నుంచి అన్నదాతలు బారులు తీరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై అందించే యూరియా సకాలంలో సరఫరా కావటం లేదని, మార్కెట్లో ఎరువుల డీలర్ల వద్ద కూడా యూరియా లభించటం లేదని, దీంతో యూరియా కొరత ఏర్పడింది అంటూప్రజల్లో విస్తృతంగా ప్రచారం జరగడంతో రైతులు ఆందోళన చెందారు. రైతులకు పంటలకు సంబంధించి సరిపడా యూరియా సరఫరా చేయాలని, యూరియా కొరత లేకుండా రైతులను ఆదుకుంటామని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రైతులకు భరోసా కల్పించడంతోపాటు ఈ విషయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత లేకుండా రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవలవిజ్ఞప్తి చేయడం జరిగింది. దీంతో రాష్ట్రానికి యూరియా సరఫరా జరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కల్లూరు మండల పరిధిలోని చెన్నూరుకు 20 టన్నులూ కల్లూరు సొసైటీకి 20 టన్నులు యూరియా రావడం జరిగింది. దీంతో సమాచారం తెలుసుకున్న రైతులు మంగళవారం ఉదయం నుంచి ఆయా సొసైటీల పరిధిలో కార్యాలయం వద్ద యూరియా కోసం మహిళలు, అన్నదాతలు ముందస్తుగా ఆధార్ కార్డులు పాస్ పుస్తకాలు సీరియల్ లో పెట్టి క్యూలైన్లో బార్లు తీరారు. యూరియా పంపిణీ సందర్భంగా ఎలాంటి ఘర్షణలు జరగకుండా ముందస్తుగా ఆయా సొసైటీ కార్యాలయాల వద్ద ఎస్సై డి హరిత ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నేపధ్యంలో సొసైటీ కార్యాలయ సిబ్బంది రైతులకు ఎకరంలోపు ఉన్నవారికి ఒక బస్తా రెండు ఎకరాలపైగా ఎంత భూమి ఉన్న రెండు బస్తాలు యూరియా చొప్పున బయోమెట్రిక్ విధానంలో రైతుల వేలిముద్రలు తీసుకొని ఎరువులు పంపిణీ చేపట్టారు ఇదిలా ఉండగా. ఇటీవలకల్లూరు మండలంలో సొసైటీల లోపుష్కలంగా యూరియా నిల్వలు ఉండటంతో రైతులు ప్రభుత్వ సబ్సిడీ పోను 266 రూపాయల50 పైసలకు యూరియాను కొనుగోలు చేయడం జరిగింది. యూరియా కొరత ఏర్పడుతుందంటూ ప్రచారం జరగడంతో రైతులు ముందస్తుగానే అవసరానికంటే ఎక్కువగా నే యూరియా ను కొనుగోలు చేస్తూ నిలువ చేసుకుంటున్నారంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు,. గత ఏడాది ఒక్క జూలై నెల 31వ తేదీ కల్లా 700 టన్నుల యూరియా సొసైటీలు ఫెర్టిలైజర్స్ షాపుల ద్వారా అమ్మకాలు





చేపట్టడం జరిగింది. ఈ ఏడాది జులై 20వ తారీకు లోపే 730 టన్నులు యూరియా అమ్మకాలు జరిగినట్లు అధికారులు తెలుపుతున్నారు. కల్లూరు సొసైటీకి చేరుకున్న యూరియా నిల్వలను , యూరియా కోసం బారులు తీరిన జనాన్ని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి సందర్శించారు, ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. సొసైటీల ద్వారా రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయటం జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని తెలిపారు.

# రూరల్ మండల సబ్ రిజిస్టార్‌గా యామిని బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం రూరల్, జూలై 29 (జనంసాక్షి) :**



ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ గా యామిని మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ హెూదాలో సేవలందిస్తున్న కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ భూపాల్ కర్ణ నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. యామిని గతంలో వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రిజిస్ట్రార్గా సేవలందించారు. ప్రస్తుతం రూరల్ మండలం సబ్ రిజిస్టార్ ఇన్చార్జి హెూదాలో ఆమె వరంగల్ నుంచి ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ బదిలీపై రావడం జరిగింది. నూతన సబ్ రిజిస్ట్రార్గా బాధ్యతలు చేపట్టిన యామినికి కార్యాలయ ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రైతును రాజు చేయాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పెద్దపీట వేసిందని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు. రానున్న రోజుల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి చొరవతో మధిర మార్కెట్ రెగ్యులర్ మార్కెట్ గా చేస్తామన్నారు. మంగళవారం జరిగిన కొనుగోళ్లలో జెండా పాట గా బి కొండల్ రావు తాళ్లూరు గ్రామం అనే రైతు పండించిన 240 బస్తాల తేజ రకం మిర్చి 13,400 రూ,, లతో కొనుగోలు చేశారు.. అలాగే ప్రజా ప్రభుత్వం లో వరి సన్నధాన్యానికి రూ.500 బోనస్, రైతు రుణమాఫీ,సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా ఎకరానికి రూ.12వేలు అందజేస్తుందన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బండారు నరసింహారావు అన్నారు.

# అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా కమిటీలో ముగ్గురికి చోటు



**టేకులపల్లి, జూలై 29 (జనంసాక్షి):**
అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా కమిటీలో టేకులపల్లి మండలం నుండి ముగ్గురికి చోటు దక్కింది. మంగళవారం పాల్వంచ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయం నందు జరిగిన “నీ గానమే నా ప్రాణం”52వ వేదిక కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్యాత్మిక నూతన కమిటీని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ రాజ్ దేశ్ పాండే ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ ప్రతిష్టాత్మక కమిటీలో టేకులపల్లి మండలం నుంచి ముగ్గురికి చోటు కల్పించారు.జిల్లా ఉపాధ్యక్షులుగా అనుగోజు నటరాజ్ (బేతంపూడి),గౌరవ సలహాదారులుగా గుడిపూడి మోహన్ రావు,సహాయ కార్యదర్శిగా గుండా నరసింహ రావు (టేకులపల్లి) నుండి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరి పదవీకాలం రెండు సంవత్సరాల పాటు ఉంటుంది.హిందూ భావజాలాన్ని ప్రచారం చేయడంలో,హిందూ ఆధ్యాత్మిక చింతన పెంపొందించే కార్యక్రమాలను పాటిస్తూ,సనాతన హైందవ ధర్మం కాపాడటంలో కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ రాజ్ దేశ్ పాండే, అన్నదాన కమిటీ జాతీయ అధ్యక్షులు తాండ్ర రాంప్రసాద్, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ గుత్తా చంద్రశేఖర్, ప్రముఖ గాయకులు కేశవ్ గురుస్వామి పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు పంపిణీ

**మధిర, జూలై 29 జనంసాక్షి:**





తొండల గోపవరం గ్రామ పంచాయతీలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా రేషన్ కార్డు లేనివారికి నూతన రేషన్ కార్డులతో పాటు కార్డులో నూతనంగా పేర్లను పరిచిన జాబితాతో కూడిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ల ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ నరెడ్ల వెంకటరెడ్డి వాసిరెడ్డి రవికుమార్ వేల్పుల సత్యం వేల్పుల సాంబయ్య వేల్పుల ప్రవీణ్ మామిళ్ళ నరేష్ నరెడ్ల విష్ణువర్ధన్ రెడ్డి పగడాల సురేష్ కాసిబోయినసీతయ్య బాబు మచ్చ గోపి మునులూరి కృష్ణయ్య వాసిరెడ్డి వెంకటరావు పారుపల్లి కోటయ్య తాళ్లూరి రాధా చేబ్రోలు అనిల్ చేబ్రోలు సాంబయ్య మేడేపల్లి శివ కృష్ణ తలుపుల బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లు సామాజిక సేవలో ముందుండాలి

**కోదాడ, జులై 29 (జనంసాక్షి):**



విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. మంగళవారం సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జులై నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్ అయిన తర్వాత ఇంటి వద్ద ఒంటరిగా గడపకుండా ప్రతిరోజు సంఘ కార్యాలయానికి వచ్చి ఆట,పాటలతో సంతోషంగా గడపాలన్నారు. కోదాడ యూనిట్ వారు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం జన్మదిన వేడుకలు జరుపుకునే వారిని కేక్ కట్ చేయించి శాలువా, మెమెంటో, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస రావు బొల్లురాంబాబు, రఘువరప్రసాద్, పొట్ట జగన్మోహన్, హనుమారెడ్డి, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, నరసయ్య, ఖలీల్ అహ్మద్, వీరబాబు, భ్రమరాంబ,శోభ తదితరులు పాల్గొన్నారు.

# రేపు అడవి మల్లేలా గురుకుల బాలికల కళాశాలలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

**పెనుబల్లి, జులై 29(జనం సాక్షి)**



పెనుబల్లి మండలం అడవి మల్లేల తెలంగాణా సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ, బైపిసి కోర్సులలో మిగిలి ఉన్న సీట్లకు ఈనెల 31గురువారం న స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టనున్నామని కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయ కుమారి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు, ఎంపీసీ కోర్సులో 4 ఎస్ సి, 3 బిసి, 1 మైనారిటీ, 2 ఓసి కలిపి మొత్తం10 సీట్లు కాళీగా ఉన్నాయని, బైపిసి కోర్సులో 1 మైనారిటీ,1 ఓసి కలిపి 2సీట్లు కాళిగా ఉన్నాయని తెలిపారు, అభ్యర్థులు ఎస్ ఎస్ సి పరీక్షలో పాసై ఉండాలని తెలిపారు, అడ్మిషన్లకు వచ్చే అభ్యర్థులు మీసేవ ద్వారా పొందిన కుల,ఆదాయ, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ల తొ పాటు ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఎస్ ఎస్ సి మెమో తీసుకొని రాగలరని, ఒరిజినల్ సర్టిఫికెట్లు లేని ఎడల దరఖాస్తు తీసుకోబడవని ప్రిన్సిపల్ తెలియజేశారు.

# ఆగస్టు 1న కలెక్టరేట్ ఎదుట ధర్నా

**యుఎస్‌పిసి యాదాద్రి జిల్లా కమిటీ ముక్కెర్ల యాదయ్య**



**భువనగిరి జులై 29 (జనంసాక్షి)** విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 1న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్ పీసీ) నాయకులు కోరారు. జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజ్ ఆవరణంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా యూఎస్పీసీ నాయకులు ముక్కెర్ల యాదయ్య, జి లక్ష్మీనరసింహారెడ్డి, మెతుకు సైదులు, మైలారం సత్తయ్యలి మాట్లాడుతూఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) ఆధ్వర్యంలో ఆగస్టు 1న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాల్లో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలి, పీఆర్సీని ప్రకటించి 1/7/2023 నుండి అమలు చేయాలన్నారు. పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని,సీ పీఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని, 317 జీ ఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగవిరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25 ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్ కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్ భాస్కర్, జీ వి రమణారావు, జె కరుణాకర్, జనార్ధన్, బాలయ్య, విజయ, టి. వెంకన్న కె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ సామాజిక వర్గంపై నేతల అనుచిత వ్యాఖ్యలు అభ్యంతరకరం

❑ నియోజకవర్గ కమ్మ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల, జూలై 29(జనంసాక్షి):** ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బీజేపీ పార్టీ యంపీ సీఎం రమేష్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన భారత రాష్ట్రసమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కమ్మ సామాజిక వర్గంపై అసభ్య అనుచిత వ్యాఖ్యలు చేశారని, వారిపై కొన్ని రాజకీయ విమర్శలు చేశారని, వాటిపై కేటీఆర్ స్పందించాలని మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన నియోజకవర్గ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, సీఎం రమేష్ మాట్లాడుతూ అందుకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని తానే స్వయంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ చెప్పారని, కానీ రెండు రోజులు గడిచినా కేటీఆర్ కమ్మ సామాజిక వర్గంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని ఖండించక పోగా. రమేష్ చేసిన రాజకీయ విమర్శలైన బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం వార్తలు ఖండించి కమ్మ సామాజిక వర్గంపై చేసిన వ్యాఖ్యలు ఖండించక పోవడం చూస్తే వారు కమ్మ సామాజిక వర్గంపై ఉద్దేశపూర్వకంగానే వ్యాఖ్యలు చేశారని భావించవలసి వస్తుందని, కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేయకపోతే ఖండించాలని. లేకపోతే బహి రంగంగా కమ్మ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో రాజకీయంగా బుద్ది చెపుతామని, రాజకీయాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని, గెలుపు ఓటములు సహజమని గుర్తించాలని, అధికారం కోల్పోయిన తర్వాత సహనం కోల్పోయి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, కులాలను నిందించడం, ఓటర్లను దుర్భాషలాడటం, రైతుల పట్ల అమర్యాదగా మాట్లాడటం దురదృష్టకరమని, ఇటీవల ఇతరత్రా కేసులలో విచారణ ఎదుర్కొంటూ మతిభ్రమించి ఏదేదో మాట్లాడుతూ ప్రజలలో పలచన అవుతున్నారని, తక్షణమే కమ్మ సామాజిక వర్గంపై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకపోతే ఖండించాలని, లేకపోతే కమ్మ సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ సుంకర రమేష్

**విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి**



దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ సుంకర రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎం కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి అధ్యాపక బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపల్ మల్లయ్య పదవి విరమణ పొందడంతో రంగారెడ్డి జిల్లా కందుకూర్ లో జూనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్న డాక్టర్ సుంకర రమేష్ పదోన్నతి పై ఇక్కడికి వచ్చారు.నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంకెఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. కోటయ్య, అకాడమీ కోఆర్డినేటర్ సి. హెచ్. లింగమయ్య, సి. హెచ్. లింగారెడ్డి టీ ఎస్ కే సి మెంటార్ శివకృష్ణ, జూనియర్ కళాశాల అధ్యాపకులు సాయిలు, నరసింహ, రాజు తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

**జనం సాక్షి @ దేవరకొండ**

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలి

**సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య**



**చౌటుప్పల్, జూలై 29(జనంసాక్షి ):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుపై బీజేపీ ప్రభుత్వం తమ వైఖరిని తక్షణమే స్పష్టం చేయాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య డిమాండ్ చేశారు. జిల్లా విస్తృత స్థాయి సిపిఎం పార్టీ సమావేశం మంగళవారం మున్సి పాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలోని ఎమ్మెస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకుడు గోశిక స్వామి పార్టీ జెండాను ఆవిష్కరించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్. వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో 42% బీసీ రిజర్వేషన్ అమలు తీర్మానం చేసి కేంద్రానికి పంపినా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం అన్యాయ మన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టు పెల్లి అనురాధ, జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, జనీగల పెంటయ్య, బూర్గు కృష్ణారెడ్డి, దాసరి పాండు, గుంటోజు శ్రీనివాస చారి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, రా గిరి కిష్టయ్య, అవ్వారీ రామేశ్వరి, ఆదిమూలం నందీశ్వర్, భోయ యాదయ్య, పల్లె మధు, బత్తుల దాసు, తిగుల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ శుద్ధ పంచమి వేడుకలు

**పూజలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జ్ కే అనిత**



**దేవరకొండ, జులై 29 (జనం సాక్షి)** దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ శుద్ధ పంచమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మండల న్యాయ సేవా సంస్థ అధికారి చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ కే అనిత ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ బ్రాహ్మణ ఎల్లమ్మ పుట్ట దగ్గర దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అభిషేక, అష్టోత్తర పూజలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా సంతానం కలగాలనుకునేవారు, వివాహం జరగాలనుకునేవారు, వివిధ కాలసర్ప దోషాలు ఉన్నటువంటి వారు ఇట్టి శ్రీ సుబ్రమణ్యేశ్వర, రేణుక ఎల్లమ్మ, శ్రీ భవాని మృత్యుంజయేశ్వర దుర్గామాత స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించడం వలన వారి పూర్తి దోషాలు తొలగిపోయి, భక్తుల యొక్క కోరికలు కొంగుబంగారమై నెరవేరుతాయని భక్తులు నమ్ముతారు. కావున భక్తులందరూ శ్రావణ శుద్ధ పంచమి మంగళవారం నుండి కార్తీక శుద్ధ చవితి వరకు ఎల్లప్పుడూ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రేణుక ఎల్లమ్మ అమ్మవారి పూజలు నిర్వహించడం శుభసూచికం.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు వనం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి మస్న మణిదీప్, కోశాధికారి చెరిపల్లి ఎల్లయ్య, చిలువేరు చంద్రమౌళి, గద్దం రమేష్, పులిజాల పూర్ణయ్య, పగిడిమర్రి శివ, వనం కృష్ణ,ఇడెం బద్రీనాథ్, వనం



సుజాత, చెరుపల్లి జయలక్ష్మి, గుర్రం విజయలక్ష్మి, చిలువేరు ముత్యమ్మ, మాకం సునీత, మౌనిక, పూజారి రాగిరి రవికుమార్, సూపర్వైజర్ పున్న వెంకటేశ్వర్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ భవాని మృత్యుంజయేశ్వర శ్రీ రేణుక ఎల్లమ్మ దివ్యమంగళ ఆశీస్సులతో దర్శనం చేసుకున్నారు.



## ప్రతి పేదవాడికి రేషన్ కార్డుల మంజూరు

**కోదాడ, జులై 29 (జనంసాక్షి):**
అర్హులైన పేద వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయబడిన గుడిబండ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులు, మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి వాటి ఆధారంగా ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని , అర్హులైన వారందరికీ సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కోదాడ ఆర్టీవోసూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మార్వో వాజిద్ అలీ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, తూమాటి వరప్రసాద్ రెడ్డి,ఇర్ల సీతారాం రెడ్డి, మల్లెల రాణి బ్రహ్మయ్య, కందుల కోటేశ్వరరావు,నలజాల శ్రీనివాస్ రావు, శేషు రఘు పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టి రైతులకు న్యాయం చేయండి

### జర్పుల లోక్య నాయక్ మాజీ సర్పంచ్


**చందంపేట జులై 29 (జనంసాక్షి):**



చందంపేట మండలంలోని అచ్చంపేట పట్టి గ్రామ శివారులోని 50 సర్వే నెంబర్లో ఉన్న రైతులకు న్యాయం చేయాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ జర్పుల లోక్య నాయక్...ఒక ప్రకటన లో పేర్కొన్నారు.ఇటీవల సర్వే నెంబర్ 50 లో చందంపేట రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. కానీ నిజమైన రైతులకు అన్యాయం జరుగుతోందని. కానీ చట్టానికి వ్యతిరేకంగా అసలు పట్టాదారులు భూమి కాస్త కబ్జా కలిగి ఉన్నా కూడా ఎవరి హద్దులు వారు చూయించిన కూడా మరల కొంతమంది వేరే రెవెన్యూ విలేజ్ వాళ్ళు వచ్చి వ్యవసాయదారుడు లేనప్పుడు అట్టి భూమిని చూపించి నా భూమి అని సర్వే చేయించుకుంటున్నారు. ఇది చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా అన్యాయంగా భూ కబ్జాలకు పాల్పడుచున్నారు ఆలాంటి వారిని చట్టా ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల యూత్ జాయింట్ సెక్రటరీగా బీమగోని శివ కుమార్

**దేవరకొండ, జులై 29 (జనంసాక్షి)**
దేవరకొండ మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ జాయింట్ సెక్రటరీగా బీమగోని శివ కుమార్ ను సామజిక వేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా అయన మాట్లాడుతు తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.అన్ని గ్రామాల్లో బీసీ కమిటీ నిర్మాణం, బీసీ సమస్యలపై, బీసీలను చైతన్యం చేస్తూ,42 శాతం రిజర్వేషన్ పై ప్రభుత్వ మొండి వైఖరిని అందరికి వివరిస్తూ బీసీ ల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చోళ్ళేటి భాస్కర చారి , వరికుప్పల శ్రీను ఆర్మీ , పున్న వెంకటేష్ నేత,అప్పం వీరయ్య, గందూరి లక్ష్మణ్, రెడ్డి కోటేశ్వరరావు,ఏటెల్లి శ్రీశేలం యాదవ్,దుడ్డు దశరథ%శీ%, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాగ పంచమి పూజలు





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని సంతోషి మాత దేవాలయంలో శ్రావణ శుద్ధ పంచమి నాగ పంచమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక అభిషేకాలు, శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక ఆకు పూజలు, శ్రావణ మంగళ గౌరీ దేవి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ మానసదేవి,సంతాన నాగదేవత అమ్మవార్లకు ప్రత్యేకంగా భక్తుల స్వహస్తాలతోటి పంచామృత అభిషేకం నిర్వహించారు. ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, ఆకు పూజ వడమాల సేవా కార్యక్రమం నిర్వహించారు. శ్రావణమాసం మంగళవారం పురస్కరించుకొని మంగళ గౌరీ దేవి వ్రతం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రహ్మాండ్లపల్లి మురలీధర్ మురలీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, సహాయ కార్యదర్శి ఉప్పల రమేష్, కమిటీ సభ్యులు కక్కిరెనీ పద్మ, సహాయ అర్చకులు అశోక్ మిశ్రా, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**పిల్లలమర్రిలో..**
సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి మహాదేవ నామేశ్వర స్వామి, ఎరకేశ్వర స్వామి దేవాలయాలలో మంగళవారం నాగ పంచమి సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాలతో నాగ ప్రతిమకు అభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకరించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, సాయి శర్మలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.దేవాలయాలలో నాగేంద్రున్ని కీర్తిస్తూ మహిళలు భక్తిభజనలు చేశారు.

## ఆగస్టు 1న కామ్రేడ్ కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా భూభారతి

### భూ సమస్యలను పరిష్కరిస్తుందా అనే అంశం పై నిర్వహిస్తున్న చర్చా వేదిక ను జయప్రదం చేయండి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ

**భువనగిరి, జులై 29(జనంసాక్షి)**
భాంచన్ దొర నీకాళ్ళు మొక్కుతానన్న బక్కజిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి దొరలను, జాగిరి దారులను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాలను, ప్రజలను విముక్తి చేసిన నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి గారి 19వ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 1వ తేదీన సుందరయ్య భవన్, భువనగిరిలో "భూభారతి – భూ సమస్యలను పరిష్కరిస్తుందా "అనే అంశంపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "చర్చా వేదిక "లో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆనాడు కృష్ణమూర్తి భూమిలేని పేదలందరికీ భూమి దక్కాలని పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పోరాడి భూమి పంచినాడని అన్నారు. నేడు పాలకులు చట్టాల్లో అనేక మార్పులు తెచ్చి మళ్ళీ భూస్వాములకు వివిధ రకాలుగా వందల ఎకరాల భూములను కట్టబెడుతున్నారని విమర్శించారు. నేటికి నూటికి 50% పైగా పేదలకు సెంటు భూమి లేని వారు అన్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఉండడానికి ఇల్లు లేదు, దున్నుకొని జీవించడానికి సాగు భూమి లేదు, చనిపోతే బొంద పెట్టడానికి కూడా ఆరడుగుల స్థలముకు నోచుకోని నిరుబాగ్య నిరుపేదలు వేలాది మంది ఉన్నారని వీరందరికీ ప్రభుత్వాలు మిగులు భూములు పంచాలని డిమాండ్ చేశారు. ఈ చర్చా వేదిక



సందర్భంగా పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూముల పట్టాల ఇవ్వాలని, జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని చర్చిస్తామని ఈ చర్చావే ప్రజాసంఘాల బాధ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , కవులు, కళాకారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ఈ నెల 31న ఇంటర్ ఫస్టియర్ లో స్పాట్ అడ్మిషన్లు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని ఫైర్ స్టేషన్ పక్కన గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల – చివ్వెంలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మిగిలిన సీట్లకు గురుకుల సొసైటీ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 31న స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ ను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ జీవీ విద్యాసాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పదవ తరగతిలో ఉత్తీర్ణులైన ఆసక్తి గల విద్యార్థుల నుండి తమ కళాశాలలో ఈ నెల 31న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు అప్లికేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు.మధ్యాహ్నం 2 గంటల తర్వాత మెరిట్ ప్రకారం స్పాట్ అడ్మిషన్స్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు.అడ్మిషన్ కోరు విద్యార్థులు తమ కుల, ఆదాయ సర్టిఫికెట్స్, ఎస్ఎస్సీ ఆన్లైన్ మెమో, టీసీ, స్టడీ అండ్ కండక్ట్ సర్టిఫికెట్,ఆధార్ కార్డు ఒరిజినల్,జీరాక్స్ కాపీలతోపాటు రేషన్ కార్డు ఉన్నచో రేషన్ కార్డు జీరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7995010665లో సంప్రదించవచ్చని తెలిపారు.

## సాగర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ భూములను రక్షించండి:పోలే విష్ణు అడ్వకేట్

**చింతపల్లి, జులై 29 (జనంసాక్షి)**




చింతపల్లి మండలం, వింజమూరు గ్రామ పంచాయతీకి. కొంత మంది మౌళిక వసతులు కల్పించి ఈ ఊరిలో విద్యా, వైద్యం మరియు ఉద్యోగాలు కల్పించ గలమని సాగర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఏర్పాటు చేసి, ఈ సొసైటీ ద్వారా మా గ్రామానికి చెందిన ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు చెందిన వింజమూరు గ్రామ శివారు సర్వేనెం. 752/అ, 751/8, 761/1, 762/2, 763/2 మొత్తం విస్తీర్ణం ఎ.29-32 గుంటల భూమిని అతి తక్కువ ధరకు సేకరించి సొసైటీ ద్వారా బిల్డింగ్స్ కట్టించి 2-3 సంవత్సరాలు కార్యక్రమాలు చేసి ఆ సొసైటీని మూలన పడవేసినారు. 1991లో ఏర్పాటు చేసిన సొసైటీ బాడి మరియు సభ్యులు కొంత మంది చనిపోయినారు. మొదట సాగర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా భూమిని సేకరించి అట్టి భూమిని సొసైటీ పేరు మీద చేయించినారు. పాసు పుస్తకములు సొసైటీ పేరు మీద ఇచ్చినారు. ప్రస్తుతము కొంత మంది సొసైటీ భూమిని మహ్మద్ పర్వేజ్ పేరు మీద చేయించినారు. ఈ విధముగా మోసపూరితంగా సొసైటీ భూములు కాజేసి కోట్లు సంపాదిస్తూ గ్రామానికి ఏలాంటి సహాయం చేయడం లేదని, కావున సదరు వ్యక్తులపై చర్యలు తీసుకొని, దళితులకు పట్టాలు ఇచ్చి న్యాయం చెయ్యాలని చింతపల్లి తహసీల్దార్ కి బాధితులు పిర్యాదు చేశారు. సివిల్ మ్యాటర్ లలో తలదూరుస్తున్న ఎస్ఐ రాంమూర్తి, బాధితులను బెదిరిస్తున్నారని ఇది సరి కాదని, బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్ట్ అడ్వకేట్ పోలె విష్ణు అన్నారు. వెంటనే సదరు వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### బొగ్గుగనుల పరిరక్షణ..కార్మికుల హక్కుల సంరక్షణకు..

# దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధం..

**బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య..**

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి ఆర్జీ-1 ఏరియా పరిధి జీడీకే.ఏరియా వర్క్‌షాప్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ద్వారా సమావేశం మంగళవారం నిర్వహించారు.ద్వారా సమావేశానికి యాదగిరి సత్తయ్య, ప్రధానకార్యదర్శి యతిపతి సారంగపాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బొగ్గుగనుల పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ..కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం అవిశ్రాంతంగా పోరాడేది బీఎంఎస్ మాత్రమే అని అన్నారు.రాజకీయాలకు అతీతంగా పరిశ్రమ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి బిఎంఎస్ పనిచేస్తుందని తెలిపారు.2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన టర్నోవర్..వచ్చిన వాస్తవ లాభాలలో 40శాతం వాటాను జాప్యం లేకుండా ప్రకటించి, త్వరగా చెల్లించటానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు



హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్)లో జరిగిన కుంభకోణాలపై న్యాయపోరాటం చేస్తున్న బిఎంఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని, దీర్ఘకాలికంగా పరిశ్రమలను పరిరక్షించుటకు బిఎంఎస్ కృషి చేస్తుందని తెలిపారు.సింగరేణి ఆర్జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర కార్యదర్శి మాదాసి రవీందర్, తుమ్మ గట్టయ్య, పిట్ కార్యదర్శి పుప్పాల నాగేంద్రప్రసాద్, దొంతుల కుమారస్వామి, నూతి శ్రీమన్నారాయణ, ఎల్లావుల కోటయ్య, సల్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఎస్ఐ అజ్మీరా రమేష్**



కొండమల్లేపల్లి, జులై 29 (జనంసాక్షి): మాదక ద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్ఐ అజ్మీరా రమేష్ మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ క్రాంతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కలిగించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు, గంజాయికి యువత దూరంగా ఉండాలని మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఇందుకు కారణమవుతున్న గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని ఎస్ఐ హెచ్చరించారు. మండల పరిధిలో ఇప్పటికే బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. మత్తు పదార్థాలు లేకుండా చేయాలన్నదే తమ ధ్యేయమన్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురి కాకుండా చూడాలన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. గంజాయి, మత్తు పదార్థాలు సరఫరా చేసే వారి వివరాలు తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత భాగస్వామ్యం కావాలని డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు ఇతర నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్చిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసు శాఖ, మీడియా, యువత సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిషేధిత మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్చిన్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా డ్రగ్స్ రవాణా, వినియోగాన్ని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలు, అమాయక ప్రజలను అధిక వడ్డీల వసూళ్లు, భూ కబ్జాలకు, సెటిల్మెంట్లకు పాల్పడుతున్న వాళ్లకు అధికారులను వ్యాపారస్తులను బెదిరించే వాళ్లపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు. ఈ సమావేశంలో శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, ఏఒ యర్రమాద గోవర్ధన్ రెడ్డి, పోలీసు సిబ్బంది ప్రవీణ్, సంతోష్ రెడ్డి, శేఖర్, రమేష్, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో సినీ హీరో సూపర్ రాజా సందడి

**ఇలాంటి సినిమా మీరెప్పుడూ చూసుండరు...**

**సినిమాను ఆదరించాలి**

**తానే హీరోగా నిర్మించిన చిత్రంపై**

**సూర్యాపేటలో ప్రచారం**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** వరంగల్ కు చెందిన సినీ హీరో సూపర్ రాజా తానే హీరోగా, రైటర్ గా, నిర్మాతగా, డైరెక్టర్ గా తీసిన ఇలాంటి సినిమా మీరెప్పుడూ చూసుండరు.. అనే సినిమాను ఆదరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద సందడి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నటించి, దర్శకత్వ వహించిన ఈ సినిమాలో ఒక్క కట్ లేకుండా సినిమా మొత్తం ఒకే షాట్ లో తీసినట్లు తెలిపారు.ఈ సినిమాలో 100 నిమిషాల పాటు ఒక్క కట్ లేకుండా 1400 డైలాగ్స్, సింగిల్ టేక్ లో తీసిన ఒక ఒక సాంగ్ ఉంటుందని అన్నారు.తనను ఆదరిస్తున్న అభిమానుల వల్ల సినీ హీరోగా రాణించాలని ఈ సినిమాను తీసినట్లు తెలిపారు.సెప్టెంబర్ 18న థియేటర్లలో ఈ సినిమా రిలీజ్ అవుతున్నట్లు చెప్పారు.ఈ సినిమా ప్రమోషన్ లో భాగంగా గత నాలుగు రోజులుగా 8 పట్టణాలలో ప్రమోషన్స్ నిర్వహించి, మంగళవారం సూర్యాపేటలో సినిమా గురించి ప్రచారం చేసినట్లు తెలిపారు.తన సినిమాను చూసి ఆశీర్వదించాలని కోరారు.




### పర్యావరణ పరిరక్షకుడు సీఎండీ బలరాం..

**- సింగరేణి సీఎండీ అరుదైన ప్రపంచ రికార్డు..**

గోదావరిఖని, జనంసాక్షి : పర్యావరణ పరిరక్షకుడు సింగరేణి సీఎండీ బలరాం..సింగరేణిలో అరుదైన ప్రపంచ రికార్డు సొంతం చేసుకున్నారు.తానొక్కడే 20 వేల మొక్కలు నాటి అందరికీ ఆదర్శంగా నిలిచారు. మంగళవారం కొత్తగూడెం జీకే ఓసీ డంప్‌పై 230 మొక్కలు నాటడం ద్వారా ఈ రికార్డు సాధించారు. పర్యావరణానికి ఆయన చేసిన కృషికి గుర్తింపు విశ్వగురు వరల్డ్ రికార్డులో చోటు దక్కింది.కొత్తగూడెం జీకే ఓసీ ఉపరితల గని డంప్‌పై 225వ మొక్కను దాటడం ద్వారా ఈ రికార్డు సొంతం చేసుకున్నారు. సీఎండీ ఎన్.బలరామ్‌కు విశ్వగురు వరల్డ్ రికార్డు పత్రాన్ని..మెమెంటోను సంస్థ ప్రతినిధులు అందించారు.ఆరేళ్లలో సింగరేణిలో 35కుపైగా చిట్టడవులను సృష్టించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ దేశంలో 20వేల మొక్కలను నాటిన మొదటి సివిల్ సర్వీసెస్ అధికారిగా రికార్డు నెలకొల్పారు.మొక్కలు నాటిన ప్రదేశాలకు జియో ట్యాగింగ్ చేయించడం మరో విశేషం.ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, ఎల్వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు తదితరులున్నారు.

## తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రభంజనం

**బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు**



**దేవరకొండ, జులై 29(జనం సాక్షి)** దేవరకొండ పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు నల్గొండ లో మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్ మీట్ రాష్ట్ర స్థాయి ఎంపిక ల్లో ప్రభంజనం సృష్టించారు.ఎస్.ప్రత్యూష బి జెడ్ సి 2వ సంవత్సరం, లాంగ్ రన్ లో బంగారు పతకం, ఈ.కౌసల్య బి జెడ్ సి 2వ సంవత్సరం షార్ట్ పుట్ లో బంగారు పతకం, బి.నందిని బికామ్ 2వ సంవత్సరం 200 మీటర్ల పరుగులో బంగారు పతకం,ఇ.శిల్ప బీఏ 2వ సంవత్సరం 400 మీటర్ పరుగులో బంగారు పతకం, పి.శైలజ బి జెడ్ సి 2వ సంవత్సరం 3000 మీటర్లు గోల్డ్ మెడల్, పి. అలేఖ్య పి ఎస్ మొదటి సంవత్సరం 1500 మీటర్లు లో గోల్డ్ మెడల్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం హరిప్రియ తెలిపారు.విద్యార్థులకు విద్యతోపాటు క్రీడా స్ఫూర్తి కూడా అవసరమని,క్రీడలకు మద్దతుగా నిలుస్తూ యువతకు ప్రోత్సాహం ఇచ్చేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని ప్రిన్సిపల్ తెలిపారు.

### గుర్తింపు సంఘ ప్రతినిధులతో జీఎం సమావేశం..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు.. ఆర్జీ-1లోని వివిధ విభాగాల అధికారులతో జనరల్ మేనేజర్ (జీఎం)డి.లలిత్‌కుమార్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ గతనెలలో జరిగిన నిర్మాణాత్మక సామావేశంలో తీసుకున్న నిర్ణయాలు పరిష్కారమయ్యాయన్నారు.మరికొన్ని జరుగల్సి ఉన్నాయని.. అన్నింటికి సానుకుల వాతావరణంలో పరిష్కారం దొరుకుతుందన్నారు.ఈ సమావేశంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యల మీద చర్చించారు.ఎజెండా అంశాలు ఆర్జీ-1 ఏరియా లెవెల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశం ప్రత్యేకంగా కొన్ని అంశాలను పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఏఐటియుసి నాయకులు ఆరెల్లి పోషం, మహేష్, అశోక్, వెంకటరెడ్డి, సిద్ధమల్ల రాజు, మల్లికార్జున్,పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, అధికారులు చిలక శ్రీనివాస్, డి.రమేష్, ఆంజనేయులు, రమేష్, జితేందర్ సింగ్,ధనలక్ష్మి బాయి,అంబిక, వసంతకుమార్, వేణు, హన్మంతరావు,ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.